సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
సోమవారం 13, మే 2024 పేజీలు - 8

# పార్లమెంటు ఎన్నికల సందర్భంగా

# పోలింగ్ కేంద్రాలలో అన్ని సౌకర్యాల ఏర్పాటు

**- ఓటర్లందరూ నిర్భయంగా, స్వేచ్ఛగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేయాలి**

**- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, నల్గొండ పార్లమెంటరీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన పిలుపు**





*నల్గొండ జిల్లా బ్యూరో*

నల్గొండ పార్లమెంట్ నియోజకర్గానికి సంబంధించి జిల్లా వ్యాప్తంగా 2061 పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటీలన్నింటిని పూర్తిచేయడం జరిగిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన తెలిపారు. ఆదివారం సాయంత్రం నాటికి పోలింగ్ బృందాలన్నీ సంబంధిత పోలింగ్ కేంద్రాలకు చేరుకుంటాయని ఆమె వెల్లడించారు. ఆదివారం నల్గొండ పట్టణంలోని ఎన్జీ కళాశాలలో ఏర్పాటు చేసిన పార్లమెంటు ఎన్నికల పంపిణీ కేంద్రాన్ని ఆమె సందర్శించారు. అక్కడ పోలింగ్ సిబ్బంది మెటీరియల్ పంపిణీ, పోలింగ్ కేంద్రాలకు తరలించే ఏర్పాట్లను, సిబ్బందికి భోజన, ఇతర సౌకర్యాలను తనిఖీ చేశారు. అనంతరం మీడియాతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం జిల్లాలో ఓటింగ్ శాతం పెంచేందుకు స్వీప్ కార్యక్రమాల ద్వారా ఓటర్లలో పెద్ద ఎత్తున అవగాహన చేపట్టడం జరిగిందని చెప్పారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని పోలింగ్ కేంద్రాలలో నీడ, తాగునీరు, టాయిలెట్స్ తోపాటు, మెడికల్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, సెక్టోరల్ అధికారులతో పాటు, అంబులెన్స్ లు సైతం ఏర్పాటు చేశామని చెప్పారు. పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి ఆ సౌకర్యాలు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించామని, జిల్లాలోని ఓటర్లందరూ స్వేచ్ఛగా, నిర్భయంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈనెల 11వ తేదీ సాయంత్రం నుండి ఎన్నికల ప్రచారం ముగిసినందున ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేసేందుకు 85 ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి, విఎస్‌టి, వివిటి బృందాలు పర్యవేక్షణ చేస్తున్నాయని, ఎక్కడ ఎలాంటి సంఘటన జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సి- విజిల్ ద్వారా ఇప్పటివరకు 180 ఫిర్యాదులు రాగా, వాటన్నిటిని కేవలం 55 నిమిషాలలోపే బృందాలు ఆ ప్రదేశాలకు వెళ్లి పరిష్కరించడం జరిగిందని తెలిపారు. పోలింగ్‌కు సర్వం సిద్ధంగా ఉన్నట్లు ఆమె తెలిపారు. ఆర్డీవో రవి రవికుమార్, డిఆర్డిఓ నాగిరెడ్డి ఉన్నారు.

# అనధికారికంగా ఎన్నికల విధులకు గైర్హాజరైన వారి పై కేసులు నమోదు

**- నల్గొండ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన**

**- ప్రజాప్రతినిధ్య చట్టం 1951 కింద కేసుల నమోదుకు ఆదేశం**




*నల్గొండ జిల్లా బ్యూరో*

ఇప్పటివరకు పోలింగ్ విధులకు రిపోర్ట్ చేయని పిఓ,ఏపిఓ, ఇతర పోలింగ్ సిబ్బందిపై కేసులకు ఉపక్రమించినట్లు జిల్లా కలెక్టర్ హరి చందనదాసరి తెలిపారు. ఈ మేరకు ఆమె ఆదివారం మధ్యాహ్నం ఒక ప్రకటన విడుదల చేశారు. విధులకు రిపోర్ట్ చేయని వారు తక్షణమే రిపోర్టు చేయాలని ఆదేశాలు జారీ చేసారు. ఈ మేరకు నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అందరు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు ఆదేశాలు జారీచేసిన జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. నాగార్జునసాగర్, మునుగోడు, నకిరేకల్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో సిబ్బంది గైర్ హాజరైనట్లు తెలిపారు.

# ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రజలు సహకరించాలి

**ఎస్ఐ భాస్కర్ రెడ్డి**



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : లోక్‌సభ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని ఎస్ఐ భాస్కర్ రెడ్డి అన్నారు. భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోమవారం జరగనున్న లోక్‌సభ ఎన్నికలలో భాగంగా భువనగిరి ఏసిపి రవి కిరణ్, చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో వారి ఆదేశాల మేరకు 70 మంది పోలీస్ బలగాలతో 50 పోలింగ్ స్టేషన్లో భారీ బందోబస్తు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. 8 మంది ఎస్ఐలతో ఆరు రూట్లలో నిరంతర పర్యవేక్షణ నిర్వహిస్తున్నామని అన్నారు. సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సైకిల్ ఫోర్స్ ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. మండలంలో సమస్యాత్మక గ్రామాలైన పిల్లాయిపల్లి, శివారెడ్డిగూడెం, కాప్రాయపల్లి గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కేంద్ర బలగాలతో బందోబస్తు ఏర్పాట్లు చేసామని ఆయన అన్నారు. మండల వ్యాప్తంగా 63 మందిని బైండోవర్ చేశామని ఆయన తెలిపారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రజలంతా సహకరించాలని కోరారు.

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

**- తహసిల్దార్ ఏం.నరేందర్** **- మండల వ్యాప్తంగా లోక్ సభ ఎన్నికలకు సర్వం సిద్ధం**

**- ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు**



మునుగోడు, మేజర్‌న్యూస్ : సాధారణ ఎన్నికలకు సంబంధించి సోమవారం మండల వ్యాప్తంగా ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని తహసిల్దార్ ఎం నరేందర్ కోరారు. ఆదివారం సూర్య ప్రతినిధి తో మాట్లాడుతూ గతంలో మునుగోడు మండలంలో 44 పోలింగ్ కేంద్రాలు ఉండేవి అన్నారు. అవాస గ్రామాలు అయిన బీరెల్లిగూడెం, కాశవారి గూడెం, రామకృష్ణాపురం గ్రామాలలో కొత్తగా మూడు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. దీంతో మొత్తం 47 పోలింగ్ కేంద్రాలలో మండల వ్యాప్తంగా ఎన్నికలు సర్వం సిద్ధమైనట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా పురుష ఓటర్లు 18,651 స్త్రీ ఓటర్లు 18,692 మొత్తం 37,343 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకొనున్నట్లు తెలిపారు. ఎలాంటి అమాంఛనీయుల సంఘటన జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో సోమవారం ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభం అవుతుందన్నారు. ఎండ కాలం దృష్ట్యా ఓటర్లకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాటు చేశామన్నారు.



# బాప్టిస్ట్ చర్చిలో ఘనంగా మదర్స్ డే వేడుకలు

కోదాడ, మేజర్ న్యూస్ : నయానగర్ బాప్టిస్ట్ చర్చి ఆవరణలో మదర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాస్టర్ వి ఏసయ్య ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. క్రిస్టియన్ కో ఆప్షన్ సభ్యురాలు వి జానకి ఏసయ్య, జ్యోతి, సీత, అప్పిరెడ్డి, నాగమణి, అరుణ, సునీత పాల్గొన్నారు.



## బీజేపీలో చేరిన బిఆర్ఎస్ కౌన్సిలర్ మంజుల గోపాల్ యాదవ్



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీలోని 28 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ మంజుల గోపాల్ యాదవ్ ఆదివారం బిజెపి పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి బీజేపీ ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ బీజేపీ పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంజుల గోపాల్ యాదవ్ మాట్లాడుతూ.... నీళ్లు ,నిధులు ,నియామకాలకై పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్లు పరిపాలించిన కేసీఆర్ ఉద్యమ ఆశయాలకు వ్యతిరేకంగా అవినీతి కుటుంబ పాలనతో రాష్ట్రాన్ని 5 లక్షల కోట్ల అప్పులపాలు చేశారని, ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక్క గ్యారెంటీ కూడా నెరవేర్చలేదని, తెలంగాణ ఖజానాను ఢిల్లీ కాంగ్రెస్ పార్టీకి మోస్తున్నాడని రాష్ట్ర పాలనను గాలికి వదిలేసి పార్లమెంట్ ఎన్నికల పేరిట ప్రజలను మభ్యపెడుతున్న కాంగ్రెస్ పార్టీ అవినీతిని అడ్డుకోవాలంటే భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేసాధ్యమని, ప్రధాని నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి పాలనకు ఆకర్షితులై బిజెపి ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ సమక్షంలో బిజెపిలో చేరడం జరిగిందన్నారు. నేడు జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ ,జిల్లా పరిషత్ చైర్మన్ రాకాసి లోక్ నాథ్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు సబ్బిరెడ్డి వెంకట్ రెడ్డి, అయ్యాగారి ప్రభాకర్ రెడ్డి, మెంటెపల్లి పురుషోత్తం రెడ్డి, బాసెట్టి శ్రీను, చిత్తారి ప్రభాకర్ ,శ్రీనివాస్ గౌడ్ ,కదిరి మధు, వెంకటేష్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలకు సర్వం సిద్ధం....
## పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంల తరలింపు....



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి శ్రీను నాయక్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని సిబిఎం కళాశాల ఆవరణలో ఈవీఎం డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో పోలింగ్ సిబ్బందికి ఈవీఎంలు ఇతర సామాగ్రిని అందజేశారు, సోమవారం జరగనున్న పార్లమెంటు ఎన్నికల పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని ఏఆర్ఓ శ్రీను నాయక్ వెల్లడించారు, కల్వకుర్తి నియోజవర్గంలో మహిళా ఓటర్లు 1,20,970, పురుషులు 1,23,434, ఓటర్లు మొత్తం ఓటర్ల సంఖ్య 2,44,405, ఉన్నట్లు ఆయన తెలిపారు, కల్వకుర్తి అసెంబ్లీ పరిధిలోని 271 పోలింగ్ కేంద్రాలకు 1705 సిబ్బందిని కేటాయించినట్లు ఆయన పేర్కొన్నారు, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలని, ప్రజలు సహకరించాలని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి శ్రీను నాయక్ కోరారు.

## కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి గెలుపు ఖాయం

### - కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడు




**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి ని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆధ్వర్యంలో అధిక మెజార్టీతో గెలిపించాలని , వనపర్తి జిల్లాల్లో ప్రస్తుతం బి ఆర్ఎస్ ఖాళీ అయిందని, తెలంగాణ ఉద్యమకారులకు ఎలాంటి న్యాయం జరగలేదని మలిదశ ఉద్యమకారుడు కాంగ్రెస్ నాయకులు వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు అన్నారు. బి ఆర్ఎస్ పార్టీ మరోసారి జనాలను మోసం చేసేందుకు రెడీ అయ్యారని, కాంగ్రెస్‌తో బిసి కుల గణన చేయాలని అసెంబ్లీ తీర్మానం చేసిందని, బడుగు బలహీన వర్గాలతోపాటు పేద, మధ్య తరగతివర్గాలకు సంపూర్ణ న్యాయం జరుగుతుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వ ఆరు గ్యారెంటీల్లో భాగంగా అన్ని వర్గాల ప్రజలతో పాటు మహిళలకు పెద్ద పీట వేస్తుందని, మహలక్ష్మీ పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఫ్రీ కరెంట్ వంటి స్కీమ్స్ ను అమలు చేస్తుందన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో మల్లు రవిని అధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

# పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

**- నియోజకవర్గంలో 307 పోలింగ్ కేంద్రాలు**

**- పోలింగ్ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్**



వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ : నేడు జరగనున్న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియకు జిల్లావ్యాప్తంగా అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. ఎన్నికల నిర్వహణకు బయలుదేరిన పోలింగ్ సిబ్బంది, భద్రతా దళాల వాహనాలకు ఆదివారం జిల్లా ఎన్నికల అధికారి జెండా ఊపి శుభాకాంక్షలు తెలుపుతూ సాగనంపారు. ఉదయం నుండి చిట్యాల మార్కెట్ గోదాములో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఎన్నికల అధికారి దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ..... వనపర్తి నియోజకవర్గంలో 307 పోలింగ్ కేంద్రాల్లో నేడు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించే విధంగా పోలింగ్ సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 307 పోలింగ్ స్టేషన్ లకు 32 రూట్ లు, 16 కౌంటర్ లు ఏర్పాటు చేసి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా అన్ని మెటీరియల్, ఈవియం లు తీసుకొని భద్రతా దళాల కట్టుదిట్టమైన భద్రతా మధ్య రూట్ ల వారీగా పంపించడం జరిగిందన్నారు. ఎన్నికల సిబ్బంది ఎన్నికల నిబంధనలు తూ.చ. తప్పకుండా పాటిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిరహించాలని ఆదేశిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఉదయాన్నే 5.30 గంటలకు మాక్ పోలింగ్ ప్రారంభించి అన్ని క్లియర్ చేసిన అనంతరం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రశాంతంగా ప్రారంభించి పారదర్శకంగా ముగించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో చలువ నీడ తో సహా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల్లో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నిష్పక్షపాతంగా నచ్చిన వ్యక్తికీ ధైర్యంగా ఓటు వేయాలని ఆయన జిల్లా ప్రజలను కోరారు.





## ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

### - జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు చేశామని, 13వ తేదీన ప్రజలందరూ తప్పనిసరిగా పోలింగ్ కేంద్రాలకు వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ విజ్ఞప్తి చేశారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని ఈ నెల 13వ తేదీన నిర్వహించిన పోలింగ్ కోసం పగడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలింగ్ సమయం సాయంత్రం 6 గంటల వరకు పొడిగించినట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు పోలింగ్ కేంద్రానికి వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని , ఓటింగ్ శాత%శీ% పెరగడానికి సహకరించాలని కోరారు. జిల్లా ఎన్నికల అధికారి ఈరోజు గద్వాల అలంపూర్ అసెంబ్లీ సెగ్మెంట్లలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను పరిశీలించారు. 79- గద్వాల్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 303 పోలింగ్ కేంద్రాలకు గాను పి.ఓ లు 303 , ఎ.పి .ఓ లు 303, ఓ.పి.ఓ లు 606 మొత్తం 1212 మంది ఎన్నికల సిబ్బందితో పాటు అదనంగా 244 మందిని కేటాయించడం జరిగిందన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో 44 మంది మైక్రో అబ్సేర్వేర్లను నియమించడం జరిగిందని, గద్వాల్ లో 34 రూట్లను ఏర్పాటు చేసి ఒక్కో రూట్ కు ఒక్కో సెక్టార్ అధికారిని నియమించడం జరిగిందని అన్నారు. వారికి ప్రత్యేక వాహనాలను , పోలింగ్ సిబ్బందిని తరలించుటకు 34 బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 80- అలంపూర్ అసెంబ్లీ సెగ్మెంట్ లో 291 పోలింగ్ కేంద్రాలకు గాను పి.ఓ లు 291 , ఎ.పి .ఓ ల 291, ఓ.పి.ఓ లు 582 , రిజర్వు 236 మందిని కేటాయించడం జరిగిందని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో 54 మంది మైక్రో అబ్సేర్వేర్లను నియమించడం జరిగిందని అన్నారు. గద్వాల్ లో 31 రూట్లను ఏర్పాటు చేసి ఒక్కో రూట్ కు ఒక్కో సెక్టార్ అధికారిని నియమించడం జరిగిందని అన్నారు. వారికి ప్రత్యేక వాహనాలను, పోలింగ్ సిబ్బందిని తరలించుటకు 31 బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బంది ఈరోజు సాయంత్రం ఆరు గంటల వరకు వారి పోలింగ్ కేంద్రాలకు చేరుకోవడం జరుగుతుందని తెలిపారు. కూలింగ్ సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల వద్ద భోజన సదుపాయాలతో పాటు, త్రాగునీరు, మరుగుదొడ్లు ఇతర సదుపాయాలు కల్పించడం జరిగిందని అన్నారు. తీవ్రమైన ఎండల దృష్ట్యా పోలింగ్ సిబ్బందికి అవసరమైన టెంట్లు, కూలర్లతో పాటు మెడికల్ కిట్లు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు తదితర వసతులు కల్పించడం జరిగిందన్నారు. ప్రశాంత వాతవారణంలో ఎన్నికలు నిర్వహించడానికి అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేసామని తెలిపారు. ఓటు వేయడం అందరి బాధ్యత అని, జిల్లాలోని ప్రతి ఓటరు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినుయోగించుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.





## ఘనంగా ఎంపిటిసి శివ జన్మదిన వేడుకలు

### - శాలువాతో సన్మానించిన ఎమ్మెల్యే. జడ్పీ చైర్మన్



**చిన్న చింతకుంట :** మేజర్ న్యూస్ దమగ్నాపూర్ వడ్డేమాన్ గ్రామాలకు చెందిన ఎంపీటీసీ సభ్యులు వట్టెం శివకుమార్ జన్మదిన వేడుకలు మండలంలోని లాల్ కోట. నెల్లికొండి. వడ్డేమాన్. ఉంద్యాల. మండల కేంద్రమైన చిన్నచింతకుంటలో ఘనంగా జరిగింది చిన్నచింతకుంట జెడ్పీ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి నివాస గృహంలో ఎంపిటిసి శివకుమార్ కు. దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి. జడ్పీ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి జన్మదిన వేడుకల కేక్ కట్ చేసి తినిపించ డం జరిగింది ఎంపీటీసీ.కి శాలువాతో వారు ఘనంగా సన్మానించారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని దేవుని మనస్ఫూర్తిగా కోరుకుంటు ఎన్నో ఉన్నతమైన పదవులను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.ఈ జన్మదిన వేడుకల్లో. వజీర్ బాబు. గంజి బాలరాజ్. అమ్రేష్. కొండారెడ్డి. నాగరాజు. తదితరులు పాల్గొన్నారు.

# బ్లమ్ ఇండియా తన మొట్టమొదటి స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను హైదరాబాద్‌లో ప్రారంభం

**తెలంగాణలో బ్లమ్ విస్తరణ మోడ్‌లో ఉంది మరియు ప్రతి జిల్లాలో ఒక్కో కేంద్రాన్ని ప్రారంభించాలని భావిస్తోంది**

**త్వరలో హైదరాబాద్‌లో మరో ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించేందుకు ప్లాన్ చేస్తున్నారు**



తెలంగాణలో బ్లమ్ విస్తరణ మోడ్‌లో ఉంది మరియు ప్రతి జిల్లాలో ఒక్కో కేంద్రాన్ని ప్రారంభించాలని భావిస్తోంది. త్వరలో హైదరాబాద్‌లో మరో ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించేందుకు ప్లాన్ చేస్తున్నారు ఒకసారి కొనుగోలు చేసిన వంటగది దాదావు 20 సంవత్సరాల పాటు ఉంటుంది. కాబట్టి కొనుగోలు చేసిన కొత్త వంటగది ప్రస్తుత అవసరాలు మరియు భవిష్యత్తు అవసరాలను తీర్చాలి. భవిష్యత్ అవసరాలను అంచనా వేయడానికి వయస్సు అనుకరణ సూట్ అయిన ని ఉపయోగిస్తుంది. భవిష్యత్ అవసరాలను అంచనా వేయడానికి వయస్సు సూట్ సహాయపడుతుంది : నదీమ్ పట్నీ,ౄకార్పెంటర్ పై ఆధారపడి మార్కెట్ నుండి, భారతీయ మార్కెట్ మాడ్యులర్ ఫర్నిచర్ వైపు వేగంగా కదులుతోందిభారతదేశంలో ఫర్నీచర్ సొల్యూషన్స్ సెగ్మెంట్‌లో అనుభవపూర్వక కేంద్రాలు పెరుగుతున్నాయి హైదరాబాద్, మే 11, 2024....వినూత్న కిచెన్ మరియు ఫర్నీచర్ ఫిట్టింగ్‌లలో గ్లోబల్ లీడర్ అయిన హైదరాబాద్‌లో గచ్చిబౌలిలో తన మొదటి అనుభవ కేంద్రాన్ని ప్రారంభించింది. కొత్త అనుభవ కేంద్రాన్ని ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ నదీమ్ పట్నీ మరియు ఇండియా సేల్స్ డైరెక్టర్ శ్రీ సమీర్ వైంగాంకర్, స్పేస్ ఇంటీరియర్ డైరెక్టర్ శ్రీ శేఖర్ రాజు తో కలిసి శుక్రవారం రాత్ర ఒక కార్యక్రమంలో ప్రారంభించారు. కొత్త అనుభవ కేంద్రం యొక్క సిగ్నేచర్ ప్రొడక్ట్ కేటగిరీల విస్తృఎత శ్రేణిని కలిగి ఉంది, ఇందులో అధునాతన డ్రాయర్ సిస్టమ్‌లు, హింగ్‌లు, లిఫ్ట్ సిస్టమ్‌లు మరియు అతుకులు లేని చలన సాంకేతికతలు ఉన్నాయి. ఈ కేటగిరీలలో, సందర్శకులు యొక్క ప్రసిద్ధ ఉత్పత్తులైన , , మరియు ౄ వంటి వాటిని అన్వేషించవచ్చు, తద్వారా కేంద్రంలో నావిగేట్ చేస్తున్నప్పుడు ఈ అద్భుతమైన పరిష్కారాలను ప్రత్యక్షంగా చూసేందుకు వీలు కల్పిస్తుంది. తన కస్టమర్‌లకు వాణిజ్యం, ఫర్నిచర్ పరిశ్రమ, ఇంటీరియర్ డిజైన్ విభాగంలో మరియు సృఎజనాత్మక ఫర్నిచర్ ఆలోచనలకు జీవం పోయడానికి ఆసక్తిగా ఉన్న వినియోగదారులకు మేడ్ ఇన్ ఆస్ట్రియా ఫర్నిచర్ ఫిట్టింగ్‌లను అందిస్తుంది. ఫిట్టింగ్‌ల తయారీదారు అనేది ఆస్ట్రియాలో పాతుకుపోయిన కుటుంబ-యాజమాన్య సంస్థ, వారి ప్రపంచ ఖాతాదారులకు కస్టమర్-సెంట్రిక్ ఫర్నిచర్ హార్డ్‌వేర్ పరిష్కారాలను అందజేస్తుంది. ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ నదీమ్ పట్నీ మాట్లాడుతూ, స్పేస్ ఇంటీరియర్స్ ఇండియా సహకారంతో హైదరాబాద్‌లో మా సరికొత్త అనుభవ కేంద్రాన్ని ఆవిష్కరించడానికి మేము సంతోషిస్తున్నాము. ఈ ఆధునిక సదుపాయం యొక్క ప్రపంచ స్థాయి ఫర్నిచర్ ఫిట్టింగ్‌లకు నేరుగా యాక్సెస్‌ను అందిస్తుంది. రెండు దశాబ్దాలకు పైగా ఉంది. భారతదేశంలో ఉన్నందున, ఫర్నిచర్ పరిశ్రమకు సేవ చేయడంలో మేము ఆవిష్కరణ మరియు శ్రేష్ఠతకు కట్టుబడి ఉన్నాము అని ఆయన చెప్పారు. బ్లమ్ గురించి వివరాలను తెలియజేస్తూ, అనేది అధిక-నాణ్యత ఫర్నిచర్ ఫిట్టింగ్‌లలో ప్రత్యేకత కలిగిన ఆస్ట్రియన్ హార్డ్‌వేర్ తయారీదారు అని అన్నారు. దీని ప్రధాన ఉత్పత్తి వర్గాలలో ఫర్నిచర్ కోసం లిఫ్ట్, కీలు, పుల్ అవుట్ మరియు పాకెట్ డోర్ సిస్టమ్‌లు ఉన్నాయి. కంపెనీ 120 కంటే ఎక్కువ దేశాలలో ఫర్నిచర్ తయారీదారులు మరియు అధీకృఎత డీలర్‌లకు పంపిణీ చేస్తుంది. మాకు భారతదేశం అంతటా 60 ఫ్రాంచైజీలు ఉన్నాయి. హైదరాబాద్‌లోనూ విస్తరిస్తున్నాం. హైదరాబాద్‌లో త్వరలో మరో ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. హైదరాబాద్ తమకు చాలా మంచి సంభావ్య మార్కెట్ అని నదీమ్ పట్నీ తెలిపారు. మనందరికీ తెలిసినట్లుగా భారతదేశం వడ్రంగి-కేంద్రీకృఎత మార్కెట్. కానీ, కోవిడ్ ఆ దృఎశ్యాన్ని మార్చేసింది. మార్కెట్ మాడ్యులర్ ఫర్నిచర్ వైపు కు వేగంగా మారింది. ౄ-19 తర్వాత, మాడ్యులర్ ఫర్నిచర్ మార్కెట్ క్రమంగా పెరుగుతోంది. మన దేశంలో మాడ్యులర్ సెగ్మెంట్ పెరుగుతోంది. అనేది పరిష్కారం-కేంద్రీకృఎతమైనది. వదులుగా ఉండే హార్డ్‌వేర్ నుండి, వారి ప్రాధాన్యతలు మాడ్యులర్ ఫర్నిచర్ వైపు మారుతున్నాయి. భారతదేశంలో మా రకమైన ఉత్పత్తుల మార్కెట్ పరిమాణం సుమారు రూ. 1000 కోట్లు మరియు దానిలో మూడింట ఒక వంతు వాటాను సంపాదించడం మా లక్ష్యం అని నదీమ్ పట్నీ చెప్పారు. స్పేస్ ఇంటీరియర్స్‌తో భాగస్వామ్యం హైదరాబాద్‌లోని కస్టమర్‌లకు దాని ప్రసిద్ధ ఉత్పత్తులను చేరువ చేస్తుంది, ఆధునిక నివాస స్థలాల కోసం సరికొత్త ఫంక్షనల్ మరియు ఎర్గోనామిక్ డిజైన్‌కు నేరుగా యాక్సెస్‌ను అందిస్తుంది. దక్షిణ భారతదేశం అంతటా తన ఉనికిని విస్తరించడం కొనసాగిస్తున్నందున, హైదరాబాద్‌లోని అనుభవ కేంద్రం ప్రారంభోత్సవం అత్యాధునిక ఫర్నిచర్ సొల్యూషన్‌లకు ప్రాప్యతను అందిస్తుంది. ప్రదర్శనలో ఉన్న ఎ ఏజ్ సిమ్యులేషన్ సూట్ గురించి నదీమ్ మాట్లాడారు. కొత్త వంటగది సాధారణంగా పెద్ద కొనుగోలు అని మరియు ఒకసారి ఇన్‌స్టాల్ చేస్తే, దానిని మార్చడం కష్టమని ఆయన అన్నారు. వంటశాలలు సగటున 20 సంవత్సరాలు ఉంటాయి. కాబట్టి మీ వంటగది మీ ప్రస్తుత అవసరాలు మరియు భవిష్యత్తు అవసరాలను తీర్చాలి. ఆ భవిష్యత్తు అవసరాలను అంచనా వేయడానికి, ఈ సూట్ సహాయపడుతుంది. రేపు మీ అవసరాలు ఏమిటో ఈ రోజే తెలుసుకోండి. ఇది మా పరిశోధన సాధనం అని ఆయన అన్నారు.

# సంత్‌శ్రీ అసారాంజీ బాపూ ఆశ్రమంలో ఘనంగా ముగిసిన వేసవి విద్యార్థి శిబిరం కార్యక్రమం





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః శంషాబాద్‌లోని సంత్‌శ్రీ ఆసారాంజీ బాపూ ఆశ్రమంలో ఈనెల 10వ తేదినుంచి 12వ తేదివరకు మూడు రోజుల విద్యార్థుల వేసవి శిక్షణ శిబిరం కార్యక్రమం ఆదివారం ఘనంగా ముగిసింది. ఈ వేసవి శిబిరంలో ప్రధానంగా విద్యార్థులకు యోగాసనాలు,ధ్యానం ,ప్రాణాయామం, బుద్ధి,జ్ఞాపక శక్తి వృద్ధి చెందుట,మోగిక్ ప్రయోగ్,దేశ భక్తి, తల్లిదండ్రుల,గురువులను గౌరవించడం,చదువులో మంచి మార్కులు సాధించాలంటే,విభిన్న క్రీడా ఆటల్లో రాణించేందుకు ఏవిధంగా వ్యవహారించాలో తగిన చిట్కాలు,వ్యాయమంను నేర్పించారు. మూడు రోజులపాటు నిర్వహించిన వేసవి ఉచిత శిక్షణ విభిరంలో 60మంది విద్యార్థులు పాల్గొన్నారని,శిక్షకులు విజయ్ పారిక్ తెలిపారు.

## మద్దాళి ఉషాగాయత్రికి యువకళావాహిని సత్కారం



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః ప్రముఖ కూచిపూడి నాట్యగురు,హంస పురస్కార గ్రహీత డాక్టర్ మద్దాళి ఉషాగాయత్రికి కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కారాన్ని అందుకున్న సందర్భంగా యువకళావాహిని సంస్థ ఆత్మీయంగా సత్కరించింది. ఈ కార్యక్రమం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో జరిగింది. సారిపల్లి కొండల రావు,డా.పాలకుర్తి మధుసూదన్‌రావు, డా.ఓలేటి పార్వతీశం, వడ్డేపల్లి కృష్ణ,డా.ఎస్పీభారతి, ఆర్.రాజ్యలక్ష్మి.ఈ సందర్భంగా ఉషాగాయత్రి శిష్యబృందం భజగోవిందం నృత్యాన్ని ప్రదర్శించారు. వాసవి,నీరజ,అనసూయ,లక్ష్మీవాత్సల్య,నూత్న అనన్య,లౌక్య, ర సజ్ఞ-ఈ నృత్యంలో పాల్గొన్నారు.యువకళావాహిని అధ్యక్షులు లంక లక్ష్మీనారాయణ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు.

## వేద టిఫిన్ పార్క్‌ను ప్రారంభించిన ఎంఎల్‌ఏ బండారి లక్ష్మ రెడ్డి



హైదరాబాద్ మేజర్ న్యూస్: నగరంలోని ఉప్పల్ బాగాయత్ ప్రాంతంలో వేద టిఫిన్ పార్క్ ను ప్రారంభించిన స్థానిక బిఆర్ఎస్ శాసనసభ్యులు బండారి లక్ష్మ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పల్ బాగాయత్ ప్రాంతము ఇప్పుడు చాలా బాగా అభివృఎద్ధి చెందిందని చాలా వెంచర్లు ఇక్కడ వెలువడ్డాయని మారుమూల ప్రాంతంగా ఉన్న ఈ ప్రాంతము బిఆర్ఎస్ వచ్చిన తర్వాతనే ఎంతో అభివృఎద్ధి చెందిందని ఇక్కడ హోటల్ పెట్టడం వల్ల మంచి గిరాకీ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## చేవెళ్ళ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి భారీ మెజారిటీతో గెలుపు ఖాయం-పల్లా మాణిక్‌రావు



సిటీ బ్యూరో,వేంజర్ నన్యూస్ః చేవెళ్ళ పార్లమెంట్ నియోజకవర్గంనుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి మెజారిటీతో మరోసారి విజయం సాధించడం ఖాయమని, నియోజకవర్గంలో ఆయన చేపట్టిన పలు అభివృద్ధి పనులే ఆయన మరోసారు ఘన విజయం సాధించేందుకు ఎంతో దోహదం పడుతుందని టి.పి.సి.సి. సీనియర్ నేత పల్లా మాణిక్‌రావు జోస్యం పలికారు. ఆదివారం నగరంలో మీడియాతో మాట్లాడుతూ చేవెళ్ళ పార్లమెంట్ నియోజకవర్గంలోని అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో రంజిత్‌రెడ్డి స్థానిక ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, మరోసారి ఆయనకే పట్టంకడతామని పూర్తి భరోసాను ఇస్తున్నారని ఆయన తెలిపారు. బి.జె.పి.,బి.ఆర్.ఎస్. పార్టీలు ప్రజలను వంచించే పార్టీలని, ఈ పార్టీలపట్ల ప్రజల్లో ఆదరణ తగ్గిందని,అందుకే స్థానిక ప్రజలు కాంగ్రెస్ పార్టీవైపు మొగ్గుచూపుతున్నారని ఆయన చెప్పారు. రంజిత్‌రెడ్డి అధికంగా ప్రజలమధ్యే తిరిగే వ్యక్తిఅని, ఆయనకు పేద,మధ్య తరగతి వర్గాల సాధక బాధలు అన్ని తెలిసిన వ్యక్తిఅని, కష్టాల్లోఉన్న ప్రజలను ఆదుకునే ఆపద్భందువు రంజిత్‌రెడ్డిఅని, ఆయన అన్ని వర్గాల ప్రజల ఆదరణ పుష్కలంగా ఉందని, సోమవారం జరిగే లోక్‌సభ ఏన్నికల్లో చేవెళ్ళ పార్లమెంట్ నియోజవకవర్గం ప్రజలందరు కాంగ్రెస్ పార్టీ తరపున ఏన్నికల్లో పోటీ చేస్తున్న రంజిత్‌రెడ్డి గుర్తు హస్తం గుర్తుకే స్థానిక ప్రజలు తమ విలువైన ఓటును వేసి,కాంగ్రెస్ పార్టీకి పట్టంకట్టి, దేశంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చేందుకు తోడ్పాటు అందించాలని ఆయన కోరారు. గత 10ఏళ్ళపాటు కేంద్రంలోని నరేంద్ర మోడి సర్కార్ దేశ ప్రజలను నమ్మేట ముంచిందని, నరేంద్ర మోడి గుజరాత్ కార్పొరేట్ బడా వ్యాపారస్థులకే అందలం ఏక్కించారే తప్పా,పేద,మధ్య తరగతి వర్గాల వ్యాపారులకుగాని, ప్రజలకుగాని ఏమాత్రం పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. ఈసారి కేంద్రంలో రాహుల్‌గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని ఆయన జోస్యం పలికారు.

సూర్య

సోమవారం
13 మే 2024

# బ్లమ్ ఇండియా తన మొట్టమొదటి స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను హైదరాబాద్‌లో ప్రారంభం

**తెలంగాణలో బ్లమ్ విస్తరణ మోడ్‌లో ఉంది మరియు ప్రతి జిల్లాలో ఒక్కో కేంద్రాన్ని ప్రారంభించాలని భావిస్తోంది**

**త్వరలో హైదరాబాద్‌లో మరో ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించేందుకు ప్లాన్ చేస్తున్నారు**



తెలంగాణలో బ్లమ్ విస్తరణ మోడ్‌లో ఉంది మరియు ప్రతి జిల్లాలో ఒక్కో కేంద్రాన్ని ప్రారంభించాలని భావిస్తోంది. త్వరలో హైదరాబాద్‌లో మరో ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించేందుకు ప్లాన్ చేస్తున్నారు ఒకసారి కొనుగోలు చేసిన వంటగది దాదాపు 20 సంవత్సరాల పాటు ఉంటుంది. కాబట్టి కొనుగోలు చేసిన కొత్త వంటగది ప్రస్తుత అవసరాలు మరియు భవిష్యత్తు అవసరాలను తీర్చాలి. భవిష్యత్ అవసరాలను అంచనా వేయడానికి వయస్సు అనుకరణ సూట్ అయిన ని ఉపయోగిస్తుంది. భవిష్యత్ అవసరాలను అంచనా వేయడానికి వయస్సు సూట్ సహాయపడుతుంది : నదీమ్ పట్నీ, ్రాకార్పెంటర్ పై ఆధారపడి మార్కెట్ నుండి, భారతీయ మార్కెట్ మాడ్యులర్ ఫర్నిచర్ వైపు వేగంగా కదులుతోందిభారతదేశంలో ఫర్నీచర్ సొల్యూషన్స్ సెగ్మెంట్‌లో అనుభవపూర్వక కేంద్రాలు పెరుగుతున్నాయి హైదరాబాద్, మే 11, 2024....వినూత్న కిచెన్ మరియు ఫర్నీచర్ ఫిట్టింగ్‌లలో గ్లోబల్ లీడర్ అయిన హైదరాబాద్‌లో గచ్చిబౌలిలో తన మొదటి అనుభవ కేంద్రాన్ని ప్రారంభించింది. కొత్త అనుభవ కేంద్రాన్ని ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ నదీమ్ పట్నీ మరియు ఇండియా సేల్స్ డైరెక్టర్ శ్రీ సమీర్ వైంగాంకర్, స్పేస్ ఇంటీరియర్ డైరెక్టర్ శ్రీ శేఖర్ రాజు తో కలిసి శుక్రవారం రాత్ర ఒక కార్యక్రమంలో ప్రారంభించారు. కొత్త అనుభవ కేంద్రం యొక్క సిగ్నేచర్ ప్రొడక్ట్ కేటగిరీల విస్తృత శ్రేణిని కలిగి ఉంది, ఇందులో అధునాతన డ్రాయర్ సిస్టమ్‌లు, హింగ్‌లు, లిఫ్ట్ సిస్టమ్‌లు మరియు అతుకులు లేని చలన సాంకేతికతలు ఉన్నాయి. ఈ కేటగిరీలలో, సందర్శకులు యొక్క ప్రసిద్ధ ఉత్పత్తులైన , , మరియు ్రా వంటి వాటిని అన్వేషించవచ్చు, తద్వారా కేంద్రంలో నావిగేట్ చేస్తున్నప్పుడు ఈ అద్భుతమైన పరిష్కారాలను ప్రత్యక్షంగా చూసేందుకు వీలు కల్పిస్తుంది. తన కస్టమర్‌లకు వాణిజ్యం, ఫర్నిచర్ పరిశ్రమ, ఇంటీరియర్ డిజైన్ విభాగంలో మరియు సృజనాత్మక ఫర్నిచర్ ఆలోచనలకు జీవం పోయడానికి ఆసక్తిగా ఉన్న వినియోగదారులకు మేడ్ ఇన్ ఆస్ట్రియా ఫర్నిచర్ ఫిట్టింగ్‌లను అందిస్తుంది. ఫిట్టింగ్‌ల తయారీదారు అనేది ఆస్ట్రియాలో పాతుకుపోయిన కుటుంబ-యాజమాన్య సంస్థ, వారి ప్రపంచ ఖాతాదారులకు కస్టమర్-సెంట్రిక్ ఫర్నిచర్ హార్డ్‌వేర్ పరిష్కారాలను అందజేస్తుంది. ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ నదీమ్ పట్నీ మాట్లాడుతూ, స్పేస్ ఇంటీరియర్స్ ఇండియా సహకారంతో హైదరాబాద్‌లో మా సరికొత్త అనుభవ కేంద్రాన్ని ఆవిష్కరించడానికి మేము సంతోషిస్తున్నాము. ఈ ఆధునిక సదుపాయం యొక్క ప్రపంచ స్థాయి ఫర్నిచర్ ఫిట్టింగ్‌లకు నేరుగా యాక్సెస్‌ను అందిస్తుంది. రెండు దశాబ్దాలకు పైగా ఉంది. భారతదేశంలో ఉన్నందున, ఫర్నిచర్ పరిశ్రమకు సేవ చేయడంలో మేము ఆవిష్కరణ మరియు శ్రేష్ఠతకు కట్టుబడి ఉన్నాము అని ఆయన చెప్పారు. బ్లమ్ గురించి వివరాలను తెలియజేస్తూ, అనేది అధిక-నాణ్యత ఫర్నిచర్ ఫిట్టింగ్‌లలో ప్రత్యేకత కలిగిన ఆస్ట్రియన్ హార్డ్‌వేర్ తయారీదారు అని అన్నారు. దీని ప్రధాన ఉత్పత్తి వర్గాలలో ఫర్నిచర్ కోసం లిఫ్ట్, కీలు, పుల్ అవుట్ మరియు పాకెట్ డోర్ సిస్టమ్‌లు ఉన్నాయి. కంపెనీ 120 కంటే ఎక్కువ దేశాలలో ఫర్నిచర్ తయారీదారులు మరియు అధీకృత డీలర్‌లకు పంపిణీ చేస్తుంది. మాకు భారతదేశం అంతటా 60 ఫ్రాంచైజీలు ఉన్నాయి. హైదరాబాద్‌లోనూ విస్తరిస్తున్నాం. హైదరాబాద్‌లో త్వరలో మరో ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. హైదరాబాద్ తమకు చాలా మంచి సంభావ్య మార్కెట్ అని నదీమ్ పట్నీ తెలిపారు. మనందరికీ తెలిసినట్లుగా భారతదేశం వడ్రంగి-కేంద్రీకృత మార్కెట్. కానీ, కోవిడ్ ఆ దృశ్యాన్ని మార్చేసింది. మార్కెట్ మాడ్యులర్ ఫర్నిచర్ వైపు కు వేగంగా మారింది. ్రా-19 తర్వాత, మాడ్యులర్ ఫర్నిచర్ మార్కెట్ క్రమంగా పెరుగుతోంది. మన దేశంలో మాడ్యులర్ సెగ్మెంట్ పెరుగుతోంది. అనేది పరిష్కారం-కేంద్రీకృతమైనది. వదులుగా ఉండే హార్డ్‌వేర్ నుండి, వారి ప్రాధాన్యతలు మాడ్యులర్ ఫర్నిచర్ వైపు మారుతున్నాయి. భారతదేశంలో మా రకమైన ఉత్పత్తుల మార్కెట్ పరిమాణం సుమారు రూ. 1000 కోట్లు మరియు దానిలో మూడింట ఒక వంతు వాటాను సంపాదించడం మా లక్ష్యం అని నదీమ్ పట్నీ చెప్పారు. స్పేస్ ఇంటీరియర్స్‌తో భాగస్వామ్యం హైదరాబాద్‌లోని కస్టమర్‌లకు దాని ప్రసిద్ధ ఉత్పత్తులను చేరువ చేస్తుంది, ఆధునిక నివాస స్థలాల కోసం సరికొత్త ఫంక్షనల్ మరియు ఎర్గోనామిక్ డిజైన్‌కు నేరుగా యాక్సెస్‌ను అందిస్తుంది. దక్షిణ భారతదేశం అంతటా తన ఉనికిని విస్తరించడం కొనసాగిస్తున్నందున, హైదరాబాద్‌లోని అనుభవ కేంద్రం ప్రారంభోత్సవం అత్యాధునిక ఫర్నిచర్ సొల్యూషన్‌లకు ప్రాప్యతను అందిస్తుంది. ప్రదర్శనలో ఉన్న ఎ ఏజ్ సిమ్యులేషన్ సూట్ గురించి నదీమ్ మాట్లాడారు. కొత్త వంటగది సాధారణంగా పెద్ద కొనుగోలు అని మరియు ఒకసారి ఇన్‌స్టాల్ చేస్తే, దానిని మార్చడం కష్టమని ఆయన అన్నారు. వంటశాలలు సగటున 20 సంవత్సరాలు ఉంటాయి. కాబట్టి మీ వంటగది మీ ప్రస్తుత అవసరాలు మరియు భవిష్యత్తు అవసరాలను తీర్చాలి. ఆ భవిష్యత్తు అవసరాలను అంచనా వేయడానికి, ఈ సూట్ సహాయపడుతుంది. రేపు మీ అవసరాలు ఏమిటో ఈ రోజే తెలుసుకోండి. ఇది మా పరిశోధన సాధనం అని ఆయన అన్నారు.

# సంత్‌శ్రీ అసారాంజీ బాపూ ఆశ్రమంలో ఘనంగా ముగిసిన వేసవి విద్యార్థి శిబిరం కార్యక్రమం





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః శంషాబాద్‌లోని సంత్‌శ్రీ ఆసారాంజీ బాపూ ఆశ్రమంలో ఈనెల 10వ తేదినుంచి 12వ తేదివరకు మూడు రోజుల విద్యార్థుల వేసవి శిక్షణ శిబిరం కార్యక్రమం ఆదివారం ఘనంగా ముగిసింది. ఈ వేసవి శిబిరంలో ప్రధానంగా విద్యార్థులకు యోగాసనాలు,ధ్యానం ,ప్రాణాయామం, బుద్ధి,జ్ఞాపక శక్తి వృద్ధి చెందుట,మోగిక్ ప్రయోగ్,దేశ భక్తి, తల్లిదండ్రుల,గురువులను గౌరవించడం,చదువులో మంచి మార్కులు సాధించాలంటే,విభిన్న క్రీడా ఆటల్లో రాణించేందుకు ఏవిధంగా వ్యవహరించాలో తగిన చిట్కాలు,వ్యాయమంను నేర్పించారు. మూడు రోజులపాటు నిర్వహించిన వేసవి ఉచిత శిక్షణ విభిరంలో 60మంది విద్యార్థులు పాల్గొన్నారని,శిక్షకులు విజయ్ పారిక్ తెలిపారు.

## మద్దాళి ఉషాగాయత్రికి యువకళావాహిని సత్కారం



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః ప్రముఖ కూచిపూడి నాట్యగురు,హంస పురస్కార గ్రహీత డాక్టర్ మద్దాళి ఉషాగాయత్రికి కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కారాన్ని అందుకున్న సందర్భంగా యువకళావాహిని సంస్థ ఆత్మీయంగా సత్కరించింది. ఈ కార్యక్రమం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో జరిగింది. సారిపల్లి కొండల రావు,డా. పాలకుర్తి మధుసూదన్‌రావు, డా. ఓలేటి పార్వతీశం, వడ్డేపల్లి కృష్ణ,డా. ఎస్పీభారతి, ఆర్. రాజ్యలక్ష్మి. ఈ సందర్భంగా ఉషాగాయత్రి శిష్యబృందం భజగోవిందం నృత్యాన్ని ప్రదర్శించారు. వాసవి,నీరజ,అనసూయ,లక్ష్మీవాత్సల్య,నూత్న అనన్య,లౌక్య, ర సజ్ఞ-ఈ నృత్యంలో పాల్గొన్నారు. యువకళావాహిని అధ్యక్షులు లంక లక్ష్మీనారాయణ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు.

## వేద టిఫిన్ పార్క్‌ను ప్రారంభించిన ఎంఎల్‌ఏ బండారి లక్ష్మ రెడ్డి



హైదరాబాద్ మేజర్ న్యూస్: నగరంలోని ఉప్పల్ బాగాయత్ ప్రాంతంలో వేద టిఫిన్ పార్క్ ను ప్రారంభించిన స్థానిక బిఆర్ఎస్ శాసనసభ్యులు బండారి లక్ష్మ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పల్ బాగాయత్ ప్రాంతము ఇప్పుడు చాలా బాగా అభివృద్ధి చెందిందని చాలా వెంచర్లు ఇక్కడ వెలువడ్డాయని మారుమూల ప్రాంతంగా ఉన్న ఈ ప్రాంతము బిఆర్ఎస్ వచ్చిన తర్వాతనే ఎంతో అభివృద్ధి చెందిందని ఇక్కడ హోటల్ పెట్టడం వల్ల మంచి గిరాకీ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## చేవెళ్ళ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి భారీ మెజారిటీతో గెలుపు ఖాయం-పల్లా మాణిక్‌రావు



సిటీ బ్యూరో,మేజర్ న్యూస్ః చేవెళ్ళ పార్లమెంట్ నియోజకవర్గంనుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి మెజారిటీతో మరోసారి విజయం సాధించడం ఖాయమని, నియోజకవర్గంలో ఆయన చేపట్టిన పలు అభివృద్ధి పనులే ఆయన మరోసారు ఘన విజయం సాధించేందుకు ఎంతో దోహదం పడుతుందని టి.పి.సి.సి. సీనియర్ నేత పల్లా మాణిక్‌రావు జోస్యం పలికారు. ఆదివారం నగరంలో మీడియాతో మాట్లాడుతూ చేవెళ్ళ పార్లమెంట్ నియోజకవర్గంలోని అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో రంజిత్‌రెడ్డి స్థానిక ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, మరోసారి ఆయనకే పట్టంకడతామని పూర్తి భరోసాను ఇస్తున్నారని ఆయన తెలిపారు. బి.జె.పి.,బి.ఆర్.ఎస్. పార్టీలు ప్రజలను వంచించే పార్టీలని, ఈ పార్టీలపట్ల ప్రజల్లో ఆదరణ తగ్గిందని,అందుకే స్థానిక ప్రజలు కాంగ్రెస్ పార్టీవైపు మొగ్గుచూపుతున్నారని ఆయన చెప్పారు. రంజిత్‌రెడ్డి అధికంగా ప్రజలమధ్యే తిరిగే వ్యక్తిఅని, ఆయనకు పేద,మధ్య తరగతి వర్గాల సాధక బాధలు అన్ని తెలిసిన వ్యక్తిఅని, కష్టాలోఉన్న ప్రజలను ఆదుకునే ఆపద్భందువు రంజిత్‌రెడ్డిఅని, ఆయన అన్ని వర్గాల ప్రజల ఆదరణ పుష్కలంగా ఉందని, సోమవారం జరిగే లోక్‌సభ ఏన్నికల్లో చేవెళ్ళ పార్లమెంట్ నియోజవకవర్గం ప్రజలందరు కాంగ్రెస్ పార్టీ తరపున ఏన్నికల్లో పోటీ చేస్తున్న రంజిత్‌రెడ్డి గుర్తు హస్తం గుర్తుకే స్థానిక ప్రజలు తమ విలువైన ఓటును వేసి,కాంగ్రెస్ పార్టీకి పట్టంకట్టి, దేశంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చేందుకు తోడ్పాటు అందించాలని ఆయన కోరారు. గత 10ఏళ్ళపాటు కేంద్రంలోని నరేంద్ర మోడి సర్కార్ దేశ ప్రజలను నమ్మేంట ముంచిందని, నరేంద్ర మోడి గుజరాత్ కార్పొరేట్ బడా వ్యాపారస్థులకే అందలం ఏక్కించారే తప్పా,పేద,మధ్య తరగతి వర్గాల వ్యాపారులకుగాని, ప్రజలకుగాని ఏమాత్రం పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. ఈసారి కేంద్రంలో రాహుల్‌గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని ఆయన జోస్యం పలికారు.

# ఎన్నికలు ప్రశాంతంగా జరుపుకోవాలి

### తాహిసిల్దార్ విజయ్ కుమార్

### 57 పోలింగ్ బూతులకు ఎన్నికల సామాగ్రి పంపిణీ



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ఎన్నికలు ప్రశాంతంగా జరుపుకోవాలని , రాజకీయ నాయకులు ప్రజలు దీనికి సహకరించాలని తహిసిల్దార్ పి.విజయకుమార్ అన్నారు. మండలంలో మొత్తం పోలింగ్ స్టేషన్లు. 57, ఓటర్లు 43,774, పురుషులు 21806, మహిళల ఓటర్లు 21966, థర్డ్ జెండర్ 02. చింతపల్లి మండల వ్యాప్తంగా రోడ్ రూట్ మ్యాప్ 1 2 3 4 5 ఏర్పాటు చేసినట్లు ఎమ్మార్వో తెలిపారు. గోడకండ్ల గ్రామపంచాయతీలోని స్కూల్లో మూల్ 3 వ బూత్ మహిళ మోడల్ పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. గోడకండ్ల పోలింగ్ స్టేషన్లను పంచాయతీ సెక్రటరీ .పద్మ ,పోలీస్ అధికారులు పరిశీలించారు.

# ఆలయంలో విశేష పూజలు

### యాదాద్రిలో భక్తుల రద్దీ





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ఆదివారం సెలవు రోజు కావడంతోయాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయానికి భక్తులరద్దీ పెరిగింది.ఆలయ పరిసరాలన్ని భక్తులతో కిటకిటలాడుతున్నాయి..శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దర్శనానికి క్యూలైన్లో భక్తులు బారులుతీరారు..ఆలయంలో మొక్కు కళ్యాణములోఅధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకుంటున్నారు. దీనితో స్వామి వారి ఉచిత ప్రవేశ దర్శనానికి దాదాపు 3 గంటలు, ప్రత్యేక దర్శనానికి దర్శనానికి దాదాపు గంటన్నర సమయం పడుతుంది.భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ప్రసాద విక్రయ శాల,సత్యనారాయణ స్వామి వ్రత మండపం,కొండక్రింద విష్ణుపుష్కరణి,కారు పార్కింగ్, బస్టాండ్‌లో భక్తుల సందడి నెలకొంది. ఆదివారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 57,76,291.

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

### మోడల్ పోలింగ్ స్టేషన్ సందర్శన

### జిల్లా కలెక్టర్ వెంకట్రావు






కోదాడ, మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకట్రావు కోరారు. పట్టణంలోని హుజూర్ నగర్ రోడ్డులోని ఎస్ఆర్ఎం స్కూల్‌లో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ స్టేషన్‌ను పరిశీలించారు. ఓటర్లకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని అధికారులను కోరారు. ఎస్పీ హెగ్డే, మునిసిపల్ కమిషనర్ రమాదేవి, అధికారులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలకు సర్వం సిద్ధం







భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : పార్లమెంట్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు సిద్ధమయ్యాయి. ఆదివారం పురపాలక కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన పోలింగ్ బూతులకు పోలింగ్ సామాగ్రితో సిబ్బంది చేరుకున్నారు. ఈ సందర్భంగా మండల తహసిల్దార్ శ్రీకాంత్ రెడ్డి పోలింగ్ స్టేషన్లను సందర్శించి అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో, పట్టణ వ్యాప్తంగా మొత్తం 43269 ఓటర్లకు గాను 50 పోలింగ్ బూతులను ఏర్పాటు చేశామని అన్నారు .ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు . ప్రతి ఓటరు పోలింగ్ స్లిప్ తో పాటు ఏదైనా గుర్తింపు కార్డు వెంట తీసుకెళ్లాలని తెలిపారు.ఎలాంటి సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించేందుకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసామని ఆయన తెలిపారు. ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఆయన తెలిపారు.

# చందుపట్లలో సుబ్బురు సత్తయ్య అంత్యక్రియలు

## హాజరైన ప్రముఖులు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల అనిత తండ్రి సుబ్బురు సత్తయ్య అనారోగ్యంతో మృతిచెందారు. ఆదివారం భువనగిరి మండలం చందుపట్ల గ్రామంలో సుబ్బురు సత్తయ్య అంత్యక్రియలు నిర్వహించారు. ఈ అంతక్రియలకు రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి, ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,మందుల సామేల్,మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, ఎంపి అభ్యర్థులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, క్యామ మల్లేష్,బండ్రు శోభారాణి సత్తయ్య, ఆత్మ శాంతి చేకూరాలని నివాళులర్పించారు.ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ కు సర్వం సిద్ధం





ఆమనగల్లు మేజర్ న్యూస్ (మే 12 ) పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌కు ఆమనగల్లు మండలంలో అధికారులు సర్వం సిద్ధం చేశారు. మండల పరిధిలోని పోలింగ్ స్టేషన్ లకు సంభందించిన మెటిరియల్ ను ఆదివారం ఆమనగల్లు ఎంపీడీవో కార్యాలయం లో పోలింగ్ సిబ్బందికి పంపిణీ చేశారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పటిష్ట బందో బస్తు ఏర్పాటు చేసినట్లు ఆమనగల్లు సిఐ ప్రమోద్ కుమార్, ఎస్సై బలరాం లు తెలిపారు.

## ప్రతి ఒక్కరు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలి

**- సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి**



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మే 12) ప్రతి ఒక్కరూ నిర్భయంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి కోరారు. ఆదివారం రాత్ర ఆయన ఆమనగల్లు లో పోలింగ్ కేంద్రాన్నిఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బందికి పోలింగ్ అధికారులు సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలో ఎన్నికల నిర్వహణకు 9,000 మంది పోలీస్ సిబ్బందిని వినియోగిస్తున్నట్లు, 90 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి ప్రత్యేక భద్రత ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రతి కేంద్రాన్ని సాంకేతిక పరిజ్ఞానంతో బందోబస్తు పర్యవేక్షిస్తున్నామని, కేంద్రాలను తనఖీ చేసేందుకు మొబైల్ టీమ్ లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమాలలో శంషాబాద్ డిసిపి నారాయణరెడ్డి, అదనవు డీసీపీలు రామ్ కుమార్, శ్రీనివాస్, షాద్నగర్ ఏసిపి రంగస్వామి, సిఐ లు ప్రమోద్ కుమార్, శివప్రసాద్, ఎస్సై బలరాం పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధం



కందుకూరు, మేజర్ న్యూస్ (మే 12): పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సోమవారం పోలింగ్ ఉండడంతో ఎన్నికల అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశామని ఎన్నికల అధికారి సూరజ్ కుమార్ తెలిపారు. కందుకూరు మండలంలోని 61 పోలింగ్ కేంద్రాలు 25330 మంది పురుష ఓటర్లు,25107 మహిళా ఓటర్లు ఉన్నారని,అన్ని కేంద్రాలకు ఎన్నికల సామాగ్రి, ఈవీఎంలు తరలించామన్నారు. చేవెళ్ల పార్లమెంట్ ఓట్ల లెక్కింపు చేవెళ్ల మండలం బండారు శ్రీనివాస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఉంటుందన్నారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ సరళి జరగనున్నట్లు ఆయన వివరించారు. పోలింగ్ కేంద్రాలలో 144 సెక్షన్ ఉందని ఆయన పేర్కొన్నారు.

## ఓటు వేయడం మనందరి బాధ్యత బోయిని జ్యోతిరవీందర్



శంషాబాద్, మేజర్‌న్యూస్ (మే 12) : ఓటు హక్కును వినియోగిం చు కోవ డం మనందరి బాధ్య తని పెద్ద గోల్కొండ మాజీ ఎం పీటీసీ బోయిని జ్యోతి రవీందర్ ముదిరాజ్ అన్నారు. భరతదేశంలో రాజ్యాంగం మనకు కల్పిన గొప్ప ఆయుధమే ఓటు హక్కు దేశాన్ని స్వయంగా శాసించే హక్కును రాజ్యాంగ నిర్మాతలైన అంబేత్కర్ రాజేంద్రప్రసాద్ లాంటి మేధావులు తమ పాలకులను తమ ప్రతినిధులుగా చట్టసబలోకి పంపించే గొప్ప నిర్ణయాదికారాన్ని మనకు కల్పించారు. అలాంటి ఓటును ప్రతీఒక్కరు తప్పకుండా విధిగా ఉపయోగించుకుని మీకు నచ్చిన ఒక మంచి నాయకున్ని ఎనుకునే అవకాశాన్ని ప్రతీఒక్కరు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా అనారు. శంషాబాద్-పెద్దగోల్కొండ ప్రజలందరు మేధావులు విధ్యావంతులు రాజకీయ నాయకులు ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోవాలని ఓటు వున్న విలువను ప్రజలకు వివరించి చైతన్య పర్చాలని తెలిపిరు. ప్రభూత్వ ఫలాలు సక్రమంగా రావాలన్న ప్రభూత్వాన్ని మనం ప్రశ్నించాలన్న మనం తప్పకుండ మన ఓటు హక్కును భాధ్యతగా వినియొాగించ ుకోవాలి పెదందగోల్కోండ ప్రజలు వందకు వంద శాతం ఓటును వినియోగించుకుని పార్లమెంటులో మీ నాయకున్ని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు.



## భారత రాజ్యాంగం ప్రజలకు అందించిన ఆయుధం ఓటు



శంషాబాద్, మేజర్‌న్యూస్ (మే 12) : భారతదేశ ప్రజలకు రాజ్యాంగం అందించిన గొప్ప ఆయుధం ఓటు హక్కని బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులు రాచమల్ల సురేష్ అన్నారు. భారత ప్రజలు తమను తాము పరిపాలించ ుక ునే విధానంలో ఓటు హక్కు ప్రధాన పాత్రను నిర్వర్తిస్తుంది దేశానికి ఓటే కీలక పాత్ర పోశిస్తుంది ఐదేళ్లకు ఒకసారి ప్రజలు తమ నిర్ణయాన్ని ఓటు ద్వార తెలిపి తమ ప్రతినిధిని చట్టసభలోకి పంపిస్తారు. ఇలాంటి గొప్ప ఆయుధాన్ని ప్రజలు ప్రతీఒక్కరు సద్వినియోగ పర్చుకుని భారత పార్లమెంటుకు మంచి నాయకున్ని ఎన్నుకోవాలని అన్నారు. రంగారెడ్డి జిల్లా ప్రజలందరు మీమీ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకుని మంచి నాయకత్వనాన్ని ఎక్కువాలని పిలుపునిచ్చారు. శంషాబాద్-రాజేంద్రనగర్ ప్రజలు ఓటు శాతాన్ని భారీగా పెంచుకన్ని మీమీ అభిమాన నాయకత్వాన్ని భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపించాలని రాచమల్ల సురేష్ పిలుపునిచ్చారు.

## స్వార్థచింతన లేని సేవలు సమాజంలో చిరస్థాయిగా నిలిచిపోతాయి : మండల కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని కొండల్‌రెడ్డి



మాడ్గుల , మేజర్‌న్యూస్ ( మే 12): స్వార్థ చింతన లేని సేవలు సమాజంలో చిరస్థాయిగా నిలిచిపోతాయని మాడ్గుల మండల కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని కొండల్‌రెడ్డి అన్నారు. కులసంఘాల నేతగా, ప్రజాప్రతినిధిగా నిస్వార్థ సేవలందించి అనతికాలంలోనే ఉపసర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షులుగా ఎన్నికైన మిద్దె రాములు అభినంధనీయులని ఆయన కొనియాడారు. మాడ్గుల గ్రామపంచాయతి తాజా మాజీ ఉపసర్పంచ్, ఉపసర్పంచ్‌ల ఫోరమ్ మాజీ మండల అధ్యక్షులు అన్నెపాక (మిద్దె) రాములు జన్మదిన వేడుకలను ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్‌నేత సూధిని కొండల్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై పార్టీ శ్రేణులు, మిత్రులతో కలిసి మిద్దె రాములును పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి జన్మదిన కేక్ కట్‌చేయించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌నేత సూధిని కొండల్‌రెడ్డి మాట్లాడుతూ పట్టుదల, స్వశక్తితో అంచెలంచెలుగా ఎదుగుతున్న మిద్దె రాములు బావి రాజకీయాల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని యువత సామాజిక సేవా కార్యక్రమాలలో ముందుకు సాగాలని కొండల్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పల్లె జంగయ్యగౌడ్, మసున విష్ణునేత, బొజ్జ సాయిరెడ్డి, ఈరమల్ల తిరుపతయ్య, జడల యాదయ్య, నూనె పర్వతాలు, సిద్ధమోని యాదయ్య, కంచర్ల వెంకటగిరి, పులికంటి దశరథ, బావండ్లపల్లి నర్సంహ్మా, కోనాపురం రాజు, పులికంటి శేఖర్, రేపని పరమేష్, కుమార్, పల్లె ఇదమయ్య, పులికంటి మెసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓటు మన రాతను మార్చేస్తుంది

**- ఏ స్వార్థం లేని నిస్వార్థమైన రాజకీయ నాయకునికి నా ఓటు : బొక్క పావని రెడ్డి, గిర్మాపూర్**

**- యువర్ ఓట్ ఈస్ యువర్ ఫ్యూచర్ : ఎన్. వర్షిత్ రెడ్డి, సాఫ్ట్ వేర్ ఇంజనీర్, మేడ్చల్ - ఓటు ఒక వజ్రాయుధం : జగ్గన్నగారి యజ్ఞిక, మేడ్చల్**

మేడ్చల్, మేజర్ న్యూస్ (మే 12) :మనం వేసే ఓటు మన రాతను మార్చేస్తుంది. ఓటు మన భావితరాల వారికి ఉజ్వల భవిష్యత్తునిస్తుంది.నవ సమాజాన్ని నిర్మించేందుకు దోహదపడుతుంది. ఇలా మనం ఐదేళ్లకోసారి వేసే ఓటు ఎన్నో ప్రకంపనలకు శ్రీకారం చుడుతుంది. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు అనే ప్రజాయుధాన్ని సంధించాలని మండలంలోని వివిధ రంగాల్లో రాణిస్తున్న పలువురు యువ ఓటర్లు కోరుతున్నారు. సోమవారం జరిగే పోలింగ్లో నిస్వార్థ రాజకీయాలకు నాంది పలకడానికి ఓటు అనే ఆయుధాన్ని సంధించాలని తెలిపారు. అది కేవలం యువత వల్లనే సాధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. హాలీడేగా భావించకుండా ఓటేసి ఇతరులకు స్ఫూర్తిగా నిలిచి ప్రతి ఒక్కరితో ఓటు వేయించాలంటున్నారు. ఓటు హక్కు వినియోగంపై ఓ పక్క ప్రభుత్వ యంత్రాంగం, మరో పక్క అధికారులు అవగాహన కల్పిస్తున్నా గతంలో జరిగిన పోలింగ్ శాతం పరిశీలిస్తే ఓటర్లు రాక పోలింగ్ శాతం తగ్గిపోతోందని, ఈసారి ఓటును సద్వినియోగం చేసుకోవాలంటున్నారు. సోమవారం జరిగే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మేడ్చల్ మండలంలోని వివిధ రంగాల్లో రాణిస్తున్న నూతన ఓటర్లు పలువురిని సూర్య దినపత్రిక పలకరించగా తమ అభిప్రాయాలు వెల్లడించారు.

**ఏ స్వార్థం లేని నిస్వార్థమైన రాజకీయ నాయకునికి నా ఓటు : బొక్క పావని రెడ్డి, గిర్మాపూర్**



తొలిసారి ఓటు వేయబోతున్న గిర్మాపూర్ గ్రామానికి చెందిన బొక్క పావని రెడ్డి మాట్లాడుతూ నేను తొలిసారి ఓటు హక్కు వినియోగించుకోబోతున్నదుకు చాలా సంతోషంగా ఉంది. ఎప్పుడెప్పుడా అంటూ ఎదురుచూశాను. మంచి సమాజానికి ఉపయోగపడే నాయకునికే నీ ఓటును వినియోగించు అని చాలా మంది చెబుతున్నారు. అందుకే నా మొట్టమొదటి ఓటును ఏ స్వార్థం లేని నిస్వార్థమైన రాజకీయ నాయకునికే నా ఓటు ఉపయోగించుకుంటాను.

## యువర్ ఓట్ ఈస్ యువర్ ఫ్యూచర్

**ఎన్. వర్షిత్ రెడ్డి, సాఫ్ట్ వేర్ ఇంజనీర్, మేడ్చల్**



రాజ్యాంగం కల్పించిన అవకాశం ఓటు హక్కు అని మేడ్చల్ కు చెందిన ఎన్.వర్షిత్ రెడ్డి అన్నారు. ప్రజాస్వామ్యంలో 18 ఏళ్లు నిండిన వారికి ఓటు హక్కు కల్పించింది మన రాజ్యాంగం. మెరుగైన సమాజం కోసం నా ఓటు హక్కును సద్వినియోగం చేసుకుని ప్రజాసేవకు అంకితమయ్యే నాయకునికే నా ఓటు వేస్తాను. మనం వేసే ఓటు మన తలరాతను మార్చేస్తుంది. ఓటు మన భావితరాల వారికి ఉజ్వల భవిష్యత్తునిస్తుంది. యువర్ ఓట్ ఈస్ యువర్ ఫ్యూచర్.

## ఓటు ఒక వజ్రాయుధం

**జగ్గన్నగారి యజ్ఞిక, మేడ్చల్**



ప్రస్తుత ఎన్నికల సమయంలో నూతన ఓటు హక్కు కలిగిన ప్రతి పౌరుడికి, ప్రతి పౌరురాలికి ఓటు హక్కు ఎంతో కీలకం. ప్రపంచ స్థితిగతులను మార్చే శక్తి ఒక్క ఓటుకు మాత్రమే ఉంది. కానీ చాలామంది ఓటును కేవలం ఎన్నికల ప్రక్రియగా, రాజకీయ తంతుగా భావిస్తున్నారు. రాష్ట్రం అభివృద్ధి చెంది మనం బాగుపడాలి అనే తాపత్రయం ఉండటమే కాదు. అందుకు పని చేసే సరైన నాయకునికి ఓటు వేయాలి. ప్రస్తుత ప్రజాస్వామ్య వ్యవస్థలో పరిస్థితి, స్వార్థ రాజకీయాల కోసం కోట్ల రూపాయల డబ్బు ఉంటే చాలు ఎన్నికలలో టికెట్ ఇచ్చి ప్రోత్సహిస్తుంది. నోటును ప్రజలకు పంచి బలహీనపరిచి, గెలువును పటిష్టం చేసుకుంటున్న నాయకులకు కాకుండా అభివృద్ధికి పట్టంకటే నాయకునికి నా మొదటి ఓటు వేస్తాను.

## ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సాగేలా సర్వం సిద్ధం

**భారీ బందోబస్తు ఏర్పాటు : సీపీ తరుణ్ జోషి**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(మే,12):నేడు జరుగనున్న మల్కాజిగిరి లోక్ సభ ఎన్నికలను పురస్కరించుకుని క్షేత్రస్థాయిలో భద్రత ఏర్పాట్లను మరియు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పర్యవేక్షించడానికి రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి ఐపీఎస్ మేడ్చల్ అసెంబ్లీ పరిధి, ఘోగారం లోని హోలీమేరీ కళాశాలల లోని ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించారు. అక్కడి స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్, కౌంటింగ్ కేంద్రాలకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ నిర్వహణ మరియు భద్రత ఏర్పాట్లు, స్ట్రాంగ్ రూము నుండి కౌంటింగ్ కేంద్రానికి చేరుకునే మార్గంలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, అక్కడ ఏర్పాటు చేయాల్సిన గార్డు వ్యవస్థ గురించి సూచనలు ఇచ్చారు. కౌంటింగ్ ఏజెంట్లు మరియు కౌంటింగ్ అధికారులు కలవకుండా పటిష్టమైన బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. మెటల్ బారికేడ్ వ్యవస్థ యొక్క ప్రయోజనాలు వివరించి, వాటిని ఏర్పాటు చేసేలా ప్రత్యేక సూచనలు ఇచ్చారు. అవసరాన్ని బట్టి పలు వరుసలలో కౌంటింగ్ టేబుల్లు మరియు రిసెప్షన్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.కమిషనర్ వెంట మల్కాజ్ గిరి డీసీపీ పద్మ ఐపీఎస్, ఏసీపీ మహేష్,సిఐ వెంకటయ్య మరియు ఇతర అధికారులు ఉన్నారు.




ఆదివారం మేడ్చల్ అసెంబ్లీ లోని హోలీ మేరీ కళాశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్ లో ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ లలో పోలైన పోస్టల్ బ్యాలెట్ సీల్ బాక్సులను పోలీస్ బందోబస్తు నడుమ హోలీ మేరీ కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్ లో వివిధ పార్టీల నాయకుల ఏజెంట్ ల సమక్షంలో సీల్ చేసి భద్రపరచడం జరిగిందని మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కలెక్టర్గౌతమ్ తెలిపారు.మేడ్చల్ జిల్లాప్రతినిధి,మేజర్ న్యూస్(మే,12):

# ఓటేద్దాం రండి

**- ఆలోచనతో ఓటేద్దాం - ఓటు వినియోగమే చైతన్యం**

**- పిల్లల భవిష్యత్తుకు మార్గం వేద్దాం**

**- ఓటు ప్రజాస్వామ్యానికి పునాదిరాయి**

**ఓటు... ప్రజాస్వామ్యానికి పునాదిరాయి. రెండక్షరాల ఓటు అనే దేశ పౌరుల చేతిలో ఉన్న వజ్రాయుధం. మన భవిష్యత్తును మనమే శాసించే ఆయుధం ఓటు. కుల, మత, ప్రాంత, లింగ, జాతి, భాష అనే భేదం లేకుండా.. దేశంలో నివసించే 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఉపయోగించుకోవాల్సిన ఆయుధం ఓటు. ఎన్నికలు ఏవైనా అవి... స్థానిక ఎన్నికలయినా.. సార్వత్రిక ఎన్నికలయినా.. ఐదేళ్లకోసారి మనం వేసే ఓటు మన తలరాతను... భవిష్యత్తును నిర్ణయిస్తుంది.**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 12) :

ఓటు.. ప్రజాస్వామ్యానికి పునాదిరాయి. రెండక్షరాల ఓటు అనే దేశ పౌరుల చేతిలో ఉన్న వజ్రాయుధం. మన భవిష్యత్తును మనమే శాసించే ఆయుధం ఓటు. కుల, మత, ప్రాంత, లింగ, జాతి, భాష అనే భేదం లేకుండా... దేశంలో నివసించే 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఉపయోగించుకోవాల్సిన ఆయుధం ఓటు. ఎన్నికలు ఏవైనా అవి... స్థానిక ఎన్నికలయినా.. సార్వత్రిక ఎన్నికలయినా.. ఐదేళ్లకోసారి మన వేసే ఓటు మన తలరాతను... భవిష్యత్తును నిర్ణయిస్తుంది. సర్పంచు మొదలు.. ఎమ్మెల్యే దాకా ఎన్నుకునే విజ్ఞత ఓటరుదే. తెలంగాణలో కీలకమైన పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న వేళ.. అభ్యర్థులను, వారి గుణగణాలను పార్టీలను వాటి తత్వాలను ఆలోచించి ఓటు వేయాల్సిన సమయమిది.




**★గుడ్ ఓట్... గుడ్ లక్ ! :★**

ఓటు అనే రెండక్షరాల పదం దేశ చరిత్రను మార్చేస్తుంది. అలా జరిగిన సంఘటనలు కూడా ఉన్నాయి. ప్రజాస్వామ్యానికి పునాదిరాయిగా ఉన్న ఓటనే ఆయుధం రాజ్యాంగం ఆర్టికల్ 326 ద్వారా కల్పించబడింది. ఈ ఓటు వినియోగంలోనే పౌరులు ఆలోచనతో... ఓటు వేసి తమకు మేలు చేసే నాయకులను ఎన్నుకోవాల్సి ఉంటుంది. మారిన పరిస్థితులు గతం వేరు.. ప్రస్తుతం వేరు.. భవిష్యత్ మరోలా ఉండొచ్చు. దేశంలో, రాష్ట్రంలో ఓటింగ్ విధానం మొదలైన నాటి నుంచి అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. సేమ్ టు సేమ్ పార్టీల్లోనూ వింత, విపరీత ధోరణులు మొదలయ్యాయి. అలాగే నాయకుల్లోనూ చిత్ర, విచిత్ర ఆలోచనలు కలుగుతున్నాయి. నాటి పార్టీల్లో నిబద్ధత, నాటి నాయకులు వాళ్ల ఆలోచనలు నేడు కరవయ్యాయి. లేడికి లేచిందే పరుగన్నట్లు.. ఇప్పుడు రాజకీయాల్లో తిరిగేవారికి కండువా కప్పుకోగానే పదవులపై ఆశపెరుగుతోంది. గుర్తింపుపై ఆశ ఏర్పడుతుంది. సంపాదనపై మక్కువ ఎక్కువవుతోంది.

**★పౌరుల ఆలోచన మారాలి :★**

ఇప్పటి ఓటర్ల ఆలోచనలూ స్వర్ధధామాలను చూస్తున్నాయి. ఓటేస్తే తమకేంటి అన్న ఆలోచనలు ఓటర్లను నిద్రపోనివ్వడం లేదు. మీకు తగ్గట్టే మేమంటూ కొందరు నాయకులు కూడా ఇలాగే వ్యవహరిస్తున్నారు. ఇప్పుడు ఎన్నికలంటే.. పవిత్రమైన తంతని.. తమ భవిష్యత్తుని.. తమ పిల్లలకు భవిత అని ఆలోచనలు కూడా చేయడం లేదు. గతానికి ఇప్పటికీ చూస్తే అక్షరాస్యత పెరిగింది. అక్షరాస్యత పెరిగిందంటే ఆలోచనలు చేయాలి. సరైన వ్యక్తులను ఎన్నుకుని చదువుకు సార్థకత చేకూర్చాలి. ఇందుకు యువతే నడుంబిగించాలి. ఎన్నికల్లో పోటీ చేస్తున్న వారిలో సరైన వ్యక్తులెవరో ఉన్నతంగా ఆలోచించి నిర్ణయించుకోవాలి. అవసరం మేరకు కుటుంబ సభ్యులను, ఇరుగుపొరుగును చైతన్య పరచాలి.

సూర్య



# అష్టమి రోజున ఏ పనిచేసినా కష్టం



## నవమి రోజున ఏ పనిచేసినా నష్టం

## పెద్దలు చెప్పిన మాటల వెనుక దాగిన రహస్యాన్ని బహిర్గతం చేసిన ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు

## హుజూర్‌నగర్ పట్టణంలో ధర్మ ప్రచారం



కోదాడ (హుజూర్‌నగర్), మేజర్‌న్యూస్ : శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు త్రైత సిద్ధాంతం ఆధారంగా రచించిన భగవద్గీత, బైబిల్, ఖుర్‌ఆన్ తదితర 100 గ్రంథాలను ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక కోదాడ శాఖ ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ పట్టణంలో ధర్మ ప్రచారం నిర్వహించారు. అష్టమి రోజున ఏ పని చేసినా కష్టం, నవమి రోజున ఏ పనిచేసినా నష్టం అని మన పెద్దలు అంటుంటారు. ఈవిధముగా మన పెద్దల నోటి నుంచి రావడంతో ప్రతి నెల వచ్చే అష్టమి, నవమి తిథుల్లో మనం కొత్త పనులు చేయకుండా వాయిదాలు వేస్తుంటాం. అసలు మన పెద్దలు ఏ ఉద్ధేశ్యంతో ఈవిధంగా చెప్పారో ఆలోచించి తెలుసుకోవాల్సిన అవసరం ఉన్నది. ఈ మాటల వెనుక దాగిన రహస్యాన్ని తన గ్రంథాల్లో వివరించారు. దైవజ్ఞానం వైపు మానవులను మళ్లించేందుకు పెద్దలు చేసిన ప్రచారం యావత్ సృష్టిని నడిపిస్తూ, కనిపించకుండా దాగిన దేవుడిని తెలుసుకొని పరమాత్మలోకి ఐక్యం కావడమే జన్మనెత్తిన ప్రతి మానవుడి ధ్యేయం. అయితే ప్రకృతి పనుల్లో నిమగ్నమైన మానవుడు ఎంత సేపటికీ ప్రపంచ ధ్యాసలైన కరెన్సీ, స్థిరాస్థులు, చరాస్థులు, కుటుంబం, విందులు, విలాసాలకే ప్రాధాన్యతనిస్తూ తన అసలైన పని గురించి మర్చిపోయాడు. జ్ఞానులకు నిలయంగా ఉన్న దక్షిణ భారత దేశంలోనే పూర్వపు పెద్దలు ఎలాగైనా సరే భవిష్యత్ తరాలను దేవుడి వైపు మళ్లించాలనే ఉద్ధేశ్యంతో అష్టమి కష్టం, నవమి నష్టం అనే ప్రచారాన్ని తెరపైకి తీసుకొచ్చారు. ఆ రెండు తిథుల్లో మానవులు ఎలాంటి కొత్త పనులు ప్రారంభించరు. దేవదేవుడైన శ్రీకృష్ణ పరమాత్మ అష్టమి తిథి రోజున కారాగారము (జైలు)లో జానకి గర్భము నుంచి సజీవముగా పుట్టినాడు. పుట్టిన వెంటనే రేపల్లెలో నందుడు, యశోద ఇంటిలోకి తరలించబడ్డాడు. దీనికి గుర్తుగా మనమంతా అష్టమి రోజున శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు జరుపుకుంటాం. యాదవ (గొల్ల) కులస్తులు నవమి రోజున గోకులాష్టమి పేరుతో వేడుకలు జరుపుకుంటున్న విషయం మనందరికీ తెలిసిందే. పూర్వపు దక్షిణ భారతదేశ జ్ఞానులు ప్రతి నెలలో వచ్చే అష్టమి, నవమి తిథులను శ్రీకృష్ణుడిపై ఉన్న భక్తితో పెద్ద పండుగలా జరుపుకునేవారు. కాలక్రమంలో వచ్చిన మార్పుల వలన మనం ప్రతి నెలలో వచ్చే అష్టమి, నవమి తిథుల్లో వేడుకలు జరుపుకోవడం మానేశాం. శ్రీకృష్ణ పరమాత్మ చెప్పిన భగవద్గీతజ్ఞానం వైపుకు భవిష్యత్ తరాలను మళ్లించాలనే ఉద్ధేశ్యంతో పెద్దలు అష్టమి రోజున కష్టం, నవమి రోజున నష్టం అని ప్రచారాన్ని తెరపైకి తీసుకొచ్చారు. ప్రతి నెలలో వచ్చే అష్టమి, నవమి తిథుల్లో ప్రపంచ పనులైన వ్యవసాయం, వ్యాపారం, ఉద్యోగం తదితర కార్యక్రమాలు చేపట్టకుండా మనం ఇంటికి పరిమితమవుతాం. అష్టమి, నవమి తిథుల్లో పనులు చేయకుండా ఇంట్లో ఖాళీగా ఉన్న మనం ఏదో విధంగా దేవుడి గురించి స్మరించుకొని, దేవుడి జ్ఞానం తెలుసుకునేందుకు దృష్టి పెడతామని ఆ విధంగా పెద్దలు ప్రచారం చేశారు తప్పితే అష్టమి, నవమి తిథుల్లో పనులు చేయడం, చేయకపోవడం వలన ఎలాంటి దుష్ఫలితాలు ఉండవు. పెద్దలు మనల్ని భయపెట్టైనా సరే భక్తిమార్గంలో భవిష్యత్ తరాలను ప్రయాణింపజేయాలనే ఉద్ధేశ్యంతో కొన్ని అసత్యాలను తెరపైకి తీసుకరావడం, వాటి వెనుక ఉన్న అసలు ఉద్ధేశ్యాలను మనం తెలుసుకోలేకపోవడం వలన మొదటికే మోసం అన్నట్లు మూఢనమ్మకాలలో మునిగిపోయాం. దేవదేవుడైన శ్రీకృష్ణ పరమాత్మ పుట్టిన అష్టమి, నవమి తిథులు వచ్చిన ప్రతి నెలలో మనం దేవుడి గురించి స్మరించుకొని, భగవద్గీతా జ్ఞానాన్ని తెలుసుకొని పెద్దలు చూపిన జ్ఞానమార్గంలో ప్రయాణిద్దాం.

### అష్టాదశ (18) పురాణాలతో ఎంతో నష్టం

మానవుడిలో పాపభీతిని కలిగించి, భయపెట్టి అయినా సరే భక్తి మార్గంలోకి తీసుకెళ్లాలన్న పెద్దల ఉద్ధేశ్యం మంచి కంటే చెడే చేసిందని చెప్పవచ్చు. వేదాలు, పురాణాలను పట్టుకున్న మనం వాటిని విడిచి బయటకు రాలేకపోతున్నాం. ధర్మం గురించి తెలిపేందుకు మానవ జన్మ తీసుకున్న శ్రీకృష్ణ పరమాత్మ యుద్ధ సమయంలో అర్జునుడికి బోధించిన భగవద్గీతా జ్ఞానాన్ని మనం తెలుసుకోలేకపోవడం విచారకరం. అష్టాదశ పురాణాలను రచించిన వ్యాస మహర్షి తర్వాతి కాలంలో అర్జునుడి ద్వారా శ్రీకృష్ణుడు చెప్పిన జ్ఞానాన్ని తెలుసుకొని, తాను చేసిన తప్పును సరిదిద్దుకునేలా భగవద్గీత పేరుతో శ్రీకృష్ణుడి బోధను గ్రంథస్తం చేశాడు. ఈ విషయాన్ని మనం లోతుగా ఆలోచించకుండా పురాణాలు, వేదాలను పట్టుకొని వేలాడడం ఎంత వరకు సమంజసమో ఆలోచించుకోవాలి.

### శ్రీకృష్ణుడిపై ఎన్నో నిందలు

శ్రీకృష్ణ పరమాత్మపై ఎన్నో నిందలు మోపారు. శ్రీకృష్ణుడికి 16 వేల మంది గోపికలు అంటూ ప్రచారం చేశారు. ఇందులో ఎలాంటి సత్యం లేదు. శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు శ్రీకృష్ణుడి జీవితం గురించి వివరిస్తూ శ్రీకృష్ణుడు దేవుడా ? భగవంతుడా ? అనే పేరుతో గ్రంథాన్ని రచించి ఎన్నో సంచలన విషయాలను బహిర్గతం చేశారు. శ్రీకృష్ణుడికి 16 వేల మంది గోపికలు లేరు. 108 మంది గోపికలు మాత్రమే కలరు. ఈ 108 మంది గోపికలతో శ్రీకృష్ణుడికి గురు శిష్యుల సంబంధం మాత్రమే కలదు. శ్రీకృష్ణుడికి 8 మంది భార్యలు కలరు. శ్రీకృష్ణుడు గోకులంలో వెన్నె దొంగతనం, ఎన్నో అల్లరి పనులు చేసినప్పటికీ దేవుడి జ్ఞానం ఎవరైనా ఆచరించవచ్చు, ఏ పని చేసినా కర్మలు అంటకుండా పని చేసి దేవుడిని చేరుకోవచ్చు అని చూపేందుకు అలా ఆచరించి చూపించాడు.

### నెమలి పింఛం ధరించడం వెనుక విశేషం

శ్రీకృష్ణుడు ఎవరూ ధరించని విధముగా నెత్తిన నెమలి పించం ధరించడం వెనుక ఎంతో విశేషమైన అర్థం కలదు. దేవదేవుడు మనల్ని తామసులు, రాజసులు, సాత్వికులు, యోగులుగా విభజించాడు. ఈ నాలుగు వర్ణాలను సూచిస్తూ నెమలి పించంలో నాలుగు రంగులు ఉన్నాయి. తన గురించి తనకు ఎరుక ఉండడంతో పాటు తాను ఏం చేసినా కర్మ అంటదని తెలిపే విధంగా శ్రీకృష్ణుడు నెమలి పింఛం ధరించాడు.

### ఒక కాలు వాలుగా ఉంచడం వెనుక గల అర్థం

శ్రీకృష్ణుడి ప్రతిమ ఎక్కడున్నా రెండు కాళ్లు ఒకేలా ఉంచి నిలబడకుండా, ఒక కాలు వాలుగా ఉంచడం విశేషం. దీని వెనుక విశేషమైన అర్థం ఉందని శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వివరించారు. మనకు ఉన్న రెండు ముక్కు రంధ్రాల్లో ఎప్పుడూ శ్వాస ఆడుతుంటుంది. ఒక ముక్కు రంధ్రంలో ఎక్కువ శ్వాస వస్తే, మరో ముక్కు రంధ్రంలో తక్కువ శ్వాస వస్తుంది. ముక్కు రంధ్రాల్లో శ్వాసలో తేడా గురించిన రహస్యం తనకు తెలుసు అనే విధంగా ఒక కాలు వాలుగా ఉంచి నిలబడ్డాడు.

### మురళి ఊదడం వెనుక గల అర్థం

శ్రీకృష్ణ పరమ్మాత మురళి (ఫ్లూట్) ఊదుతూ ఉన్న ప్రతిమలను మనం చూస్తుంటాం. మురళి (ఫ్లూట్)కి 9 రంధ్రాలు ఉంటాయి. మానవ దేహానికి నవరంధ్రాలు ఉంటాయి. నవరంధ్రాలు ఉన్న మానవ దేహాన్ని ఆడించేది తానే అని తెలిపేందుకు గుర్తుగా శ్రీకృష్ణుడు మురళి ఊదుతూ ఉదాహరణ చూపాడు.

### దేవుడి జ్ఞానానికి పుట్టినిల్లు దక్షిణ భారతదేశం

దక్షిణ భారతదేశంలో ధర్మాలకు (దేవుడి జ్ఞానానికి) లోటు ఉండదని శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు తన రచనల్లో పేర్కొన్నాడు. సృష్టిలో మొట్టమొదట దక్షిణ భారతదేశంలో దేవుడి జ్ఞానం గురించి మనువు ద్వారా బయటకు తెలిసిందన్నారు. మనువు నుంచి ఇక్ష్వాకుడు అనే రాజుకి, రాజు నుంచి ప్రజలందరికీ దేవుడి జ్ఞానం తెలిసిందన్నారు. దేవుడి జ్ఞానాన్ని తెలుసుకున్న మనువు ఉన్నదిఉన్నట్లు తెలుపకుండా స్వంతంగా మనుధర్మ శాస్త్రం అనే పేరుతో దేవుడి గురించి తప్పుగా తెలిపి కర్మ శాపానికి గురైనట్లు శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వివరించారు. మధ్య ఆసియా ప్రాంతంలో కరువు పరిస్థితుల కారణంగా గుంపులు గుంపులుగా ఆర్యులు ఉత్తర భారతదేశంలోకి ప్రవేశించారు. ఆర్యులు సహజసిద్ధంగా ఆధిపత్య ధోరణి కలిగి ఉండడంతో పాటు యుద్ధాల పట్ల మక్కువ కలిగి ఉండేవారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, శ్రీలంక ప్రాంతంలో ఉండేవారిని ద్రావిడులు అని పిలిచేవారు. ద్రావిడులు అనగా దేవుడి జ్ఞానం తెలిసినవారు. దేవుడు మూడు ఆత్మలుగా విభజించబడినాడు. పరమాత్మ, మధ్యాత్మ, జీవాత్మ గురించిన జ్ఞానం తెలిసినవారిని ద్రావిడులు అని పిలిచేవారు. ప్రస్తుతం ధర్మాలు తెలియకుండా, అధర్మాలు వృద్ధి చెందిన తరుణంలో ద్రావిడులు అంటే నాస్తికులు అని భావిస్తున్నారు.

### ఆర్యుల కుట్రలతో ప్రతి ఊర్లో రాముడి ఆలయాలు

ఉత్తర భారతదేశానికి చేరుకున్న ఆర్యులు అంతటితో ఆగకుండా వాళ్లు స్వంతంగా తయారుచేసుకున్న లిపి లేని భాష అయిన సంస్కృత భాషను గొప్పగా ప్రచారం చేశారు. దేవుడి గురించిన రచనలతో పాటు ఏ పూజ అయినా సంస్కృతంలోనే చేయాలనే రూల్ పెట్టి సక్సెస్ అయ్యారు. దక్షిణ భారత దేశంలో ఉన్న ద్రావిడులను మోసపూరితంగా వేదాల వైపు మళ్లేలా చేశారు. ఆర్య సంతతికి చెందిన రాముడిని కీర్తిస్తూ రామాయణం రచించి విస్తృతంగా ప్రచారం చేశారు. ప్రతి ఊర్లో రాముడి గుడి ఉండాలని ప్రచారం చేసి దక్షిణ భారతదేశంలోని ప్రతి ఊరిలో రామాలయం ఉండేలా చేశారు. ఉత్తరభారతదేశంలో ఎక్కడ చూసినా కాళీమాత, స్త్రీ శక్తిని తెలిపే మాతా ఆలయాలు ఉంటాయి తప్పితే రామాలయాలు ఉండవు. కానీ తమ ఆధిపత్యాన్ని చాటుకునేందుకే దక్షిణ భారతదేశంలో ప్రతి ఊరిలో రామాలయాలు నిర్మించేలా కుట్రపన్ని సఫలీకృతం అయ్యారు. ఆర్యుల కుట్రల గురించి శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు ద్రావిడ బ్రాహ్మణ అనే పేరుతో రచించిన గ్రంథంలో పూర్తిగా వివరించడం జరిగింది. దక్షిణ భారతదేశంలో ఉన్న ఆలయాలు భావపూరితంగా ఉన్నాయి. మానవ దేహంలోని ఏడు నాడీ కేంద్రాలను తెలిపే విధంగా ఏడు గోపురాలతో ఆలయ నిర్మాణం ఉంటుంది. ఆలయంలో చేసి ప్రతి పని జ్ఞానవంతంగా దేవుడి గురించి తెలిపేలా ఉంటుంది. అర్థవంతంగా చేసిన పనికి ఫలితం ఉంటుంది. భావరహితంగా ఉన్న పని చేసినప్పటికీ మనకి ఎలాంటి ఫలితం ఉండదు.

### త్రైత సిద్ధాంత గ్రంథాల ఇంటింటి ప్రచారం

శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు త్రైత సిద్ధాంతం ఆధారంగా రచించిన భగవద్గీత, బైబిల్, ఖుర్‌ఆన్ తదితర 100 గ్రంథాలను ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ప్రచారంలో ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక కోదాడ శాఖ అధ్యక్షుడు పోటు వెంకటేశ్వర్లు, జాస్తి శివరామకృష్ణ, ముత్తవరపు శైలజ, వంగాల మహేష్, చల్లా నర్సింహారావు పాల్గొన్నారు.

# 2001 - 2002 పూర్వ విద్యార్థుల సమ్మేళనం

## - గత మధుర స్మృతులను పంచుకున్న విద్యార్థులు

## - గుడాపూర్ శాంతినికేతన్ విద్యాపీఠ్ పాఠశాల విద్యార్థులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలములోని గూడాపూర్ శాంతినికేతన్ విద్యా పీఠ్ పాఠశాలలో 2001 - 2002 సంవత్సరములో 10 వ తరగతి విద్యను అభ్యసించిన విద్యార్థిని విద్యార్థులు ఆదివారం పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. 22 సంవత్సరాల తరవాత కలుసుకోవడంలో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. పాఠశాలలో గడిపిన మధుర స్మృతులను జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకొని ఒకరికొకరు సంతోషంగా గడిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ నన్నూరి సత్తిరెడ్డి మాట్లాడుతూ ఇక్కడ చదివిన విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉండటం సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించి, మెమెంటోలు అందజేశారు. ఉపాధ్యాయులు లింగస్వామి, జంగిలీ నర్సింహ, చిన్నయ్య, సయ్యద్, పూర్వ విద్యార్థులు అంజి, ప్రభాకర్, ఫారూఖ్, వెంకన్న, యాదగిరి, వర్కాల నర్సింహ,గీత,మంజుల, కవిత, పాల్గొన్నారు.